



# వినికిడి లోపం వలన దీవెన

ఒబీరో-కెన్యా

ఈ కథ మునుపటి 13వ సబ్బాతు కానుకలకు సంబంధించిన సమాచారము. దీనిని క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు.

కెన్యాలోని చెవిటి పిల్లల కోసం కెన్యాలోని మొట్టమొదటి సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ పాఠశాల ప్రిన్సిపాల్గా ఒబిరో తన పనిని పూర్తి చేయవలసి ఉంది.

బోర్డింగ్ స్కూల్లో చదువుకోవడానికి పిల్లలను కనుగొనడం అంత సులభం కాలేదు.

కొన్ని కెన్యా సమాజాలలో, చెవిటితనాన్ని కుటుంబంలో పాపానికి రుజువుగా ఒక తప్పుగా భావిస్తారు. బహుశా పిల్లల తల్లి లేదా తాత ఏదో తప్పు చేసి ఉండవచ్చు మరియు ఫలితంగా, ఆ బిడ్డను దేవుడు చెవిటితనంతో శిక్షించి ఉండవచ్చు. వినికిడి లోపం అనునది పుట్టుకతో వచ్చే జన్యువుల లోపం, అనారోగ్యం లేదా అనేక ఇతర కారణాల వల్ల కావచ్చు అనే ఆలోచనను ప్రజలు అంగీకరించరు.

చెవిటితనాన్ని కేవలం ఒక శిక్షగా చూస్తారు మరియు కొంతమంది తల్లిదండ్రులు వినికిడి లోపం ఉన్న పిల్లలను ఇంట్లో దాచిపెడతారు. చెవిటితనం శిక్ష కాదని తల్లిదండ్రులకు నేర్పించడమే ఒబిరో లక్ష్యం. అతను తన జీవితాన్ని ఈ నమ్మకానికి రుజువుగా చూస్తాడు. వైద్యచికిత్స ఫలితంగా కూడా వినికిడి లోపం సంభవిస్తుందని అతను బాలుడిగా నేర్చుకున్నాడు. ఒబిరో ఎటువంటి లోపము లేకుండా, సాధారణ వినికిడితో జన్మించాడు. అతని చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు, మరియు అంధురాలైన అతని తల్లి సబ్బాతు దినాలలో దేవునిని ఆరాధించడానికి అతనితో పాటు ఎడ్వెంటిస్ట్ చర్చికి నడిచి వెళ్లేది.

అయితే, ఒబిరోకు 13 సంవత్సరాల వయసున్నప్పుడు, అతను మలేరియాజ్వరానికి గురయ్యాడు. ఆసుపత్రిలో, అతనికి అత్యవసరంగా ఒక ఇంజెక్షన్ ఇవ్వబడింది. ఇంజెక్షన్ చేసిన వెంటనే అతని చెవులలో తీవ్రమైన నొప్పి కలిగింది, మరియు అతనికి

చెవులలోనుండి రక్తస్రావం ప్రారంభమైంది. ఒబిరోను మరొక ఆసుపత్రికి తరలించారు మరియు మొదటి ఆసుపత్రిలో చేసిన ఇంజెక్షన్ అతని వినికిడిని ప్రభావితం చేసిందని అక్కడి వైద్యులు చెప్పారు. అతను చెవిటివాడవుతాడని వారు చెప్పారు.

ఒబిరో చాలా కాలం ఆసుపత్రిలోనే ఉన్నాడు. మలేరియాతో బాధపడుతున్న ఇతర వ్యక్తులను అతను చూశాడు, వారు ఇంటికి వెళ్ళలేదు. కానీ అతను కోలుకున్నాడు మరియు చివరికి డిశ్చార్జ్ అయ్యాడు.

ఇంట్లో, అతనికి వినికిడి మందగించడం ప్రారంభమైంది. కొంతకాలం, అతను పెద్ద శబ్దాలను గుర్తించగలిగాడు. హియరింగ్ ఎయిడ్స్ కూడా కొంత సహాయపడింది. కానీ అతనికి 14 సంవత్సరాల వయసులో, అతను పూర్తిగా వినికిడిని కోల్పోయాడు.

ఒబిరో నిరుత్సాహపడ్డాడు. అతను పుట్టుకతోనే వినగలడు మరియు ఇప్పుడు అతను ఏమీ వినలేకపోయాడు. దేవుడు తనను శిక్షిస్తున్నాడా అని అతను ఆశ్చర్యపోయాడు.

నిరాశలో ఉన్న ఒబిరో, అతను బైబిల్ నందు నిరీక్షణను కనుగొన్నాడు. “మీ కోసం నాకున్న ప్రణాళికలు నాకు తెలుసు,” అని ప్రభువు ప్రకటిస్తున్నాడు, “మీకు హాని కలిగించడానికి కాదు, మీకు ఆశ మరియు భవిష్యత్తును ఇవ్వడానికి ప్రణాళికలు వేస్తున్నాడు”.

“బహుశా చెవిటిగా ఉండటం నా శ్రేయస్సు కోసం దేవుని ప్రణాళిక కావచ్చు. బహుశా చెవిటిగా ఉండటం ద్వారా నేను ఇతరులకు సహాయం చేయగలను” అని అతను అనుకున్నాడు. ఈ రోజు, తన వినికిడి లోపం తనను ఆశీర్వదించడానికి మరియు ఇతరులను ఆశీర్వదించడానికి దేవుడు చేసిన ప్రణాళికలో భాగమని అతను నమ్ముతున్నాడు. అతను తన విద్యను పూర్తి చేసి, మవాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రన్‌లో ఉపాధ్యాయుడయ్యాడు. తరువాత అతను పాఠశాల ప్రిన్సిపాల్ అయ్యాడు.

ఆ పాఠశాలలో 4 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల 73 మంది పిల్లలు ఉన్నారు. వారికి విద్యను మరియు ప్రాథమిక జీవిత నైపుణ్యాలను బోధిస్తారు. వారు బైబిల్ చదవడం మరియు దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండటం కూడా నేర్చుకుంటారు. బైబిల్లో కూడా చెవిటి వ్యక్తుల గురించి కథలు ఉన్నాయని మరియు ముఖ్యంగా, యేసు వారిని శపించలేదు, కానీ వారిని స్వస్థపరిచాడని వారు తెలుసుకున్నారు.

ఒబిరో పిల్లలకు యేసు త్వరలో వస్తున్నాడని, ఆయన వారి చెవులు తెరుస్తాడని చెబుతాడు. “నువ్వు ఎప్పటికీ చెవిటివాడివిగా ఉండవు” అని ఆయన అంటున్నారు. “మనం వినే సమయం వస్తుంది.”

2012లో ఈ పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి మొత్తం 97 మంది పిల్లలు ఇక్కడ చదువుకున్నారు మరియు వారిలో 26 మంది బాప్తిస్మం తీసుకున్నారు.

చెవిటివాడిని కావడం మరియు చెవిటి పిల్లల కోసం మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా నాయకత్వం వహించే అవకాశం ఇచ్చినందుకు ఒబిరో దేవుడిని స్తుతిస్తున్నాడు.

“నేను చెవిటివాడిని కావాలనేది దేవుని ప్రణాళిక అని ఇప్పుడు నాకు తెలుసు” అని ఆయన అన్నారు. “చెవిటివాడిగా మారడం ద్వారా, ఈ పాఠశాలలోని పిల్లలకు సహాయం చేయడానికి మరియు ఇక్కడ తన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి దేవుడు నన్ను ఉపయోగించుకున్నాడు. చెవిటివాడిని అయినందుకు నేను ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.”అని ఒబిరో చెబుతున్నాడు.

2023లో ఇచ్చిన 13 వ సబ్బాతు కానుకలలో కొంత భాగం కెన్యాలో మగపిల్లల కోసం మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్‌ను విస్తరించడానికి, బాలురు మరియు బాలికల కోసం కొత్త వసతి గృహం మరియు ఆధునిక వంటగది మరియు భోజన ప్రాంతంతో కూడిన బహుళార్ధసాధక హాల్‌ను నిర్మించడానికి సహాయపడింది. గతంలో, పిల్లలు బహిరంగ మైదానంలో తినేవారు. మరియు వారి ఆహారాన్ని ఇనుప షీట్‌తో నిర్మించిన తాత్కాలిక వంటగదిలో కట్టెల పొయ్యి మీద వండేవారు. మీ దాతృత్వానికి ధన్యవాదాలు, ఇది మ్వాటా ఎడ్వెంటిస్ట్ స్కూల్ ఫర్ డెఫ్ చిల్డ్రెన్  మరియు అంతకు మించి పిల్లలతో యేసు యొక్క ప్రేమను పంచుకోవడానికి సహాయపడుతుంది. ఈత్రైమాసములో  మిషన్ ప్రాజెక్టులలో  మరొక పాఠశాల, మెరిషో ఎడ్వెంట్ కమ్యూనిటీ నర్సరీ స్కూల్. ఇది కెన్యాలో పిల్లలకు దేవుని గురించి కూడా బోధిస్తుంది. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా కానుకలు సమర్పించినందులకు  ధన్యవాదాలు.